రూ.1.50 లక్షల ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే

ఎల్‌వోసీ పత్రాన్ని బాధితకు టుంబస భ్యులకుఅం దజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ, ఏప్రిల్ 13: కార్పొరేట్ దవాఖానలో శస్త్రచికిత్స నిమిత్తం రూ.1.50లక్షల ఎల్‌వోసీని కుటుంబ సభ్యులకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అందజేశారు. శనివారం కర్నూల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని సింధనూర్‌కు చెందిన వెంకటేశ్వర్‌రావు కుటుంబ సభ్యులకు అందించారు. జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గోపాల్, రంగారెడ్డి, రవిరెడ్డి, గోపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

15న బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్నా యకులు

కొత్తకోట, ఏప్రిల్ 13: మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా పట్టణంలో సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక తెలిపారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, 30రోజులపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు విశ్వేశ్వర్, చెన్నకేశవరెడ్డి, ఆకుల శ్రీను, ప్రశాంత్, అయ్యన్న, జగన్, అలీం, నాగన్న సాగర్, రాములుయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుభాశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచార రథానికి పూజలు

ప్రచార రథానికిపూ జలు చేస్తున్న నాయకులు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 13: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించేందుకు శనివారం పార్టీ ప్రచార రథానికి మండలంలోని గట్టుకాడిపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధిష్టానం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. విద్యావంతుడు ఆర్ఎస్‌పీని పార్లమెంట్‌కు పంపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించాలని అన్నారు. పార్టీ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సోలీపూర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 13: మండలంలోని సోలీపూర్‌లో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు. గ్రామంలోని వాహనాల, ధ్రువపత్రాలను పరిశీలించినట్లు చెప్పారు. వాహనదారులు తమ వాహనాల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా తమ వద్ద ఉంచుకోవాలన్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఎవరైనా వ్యవహరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు గ్రామస్తులు సహకరించాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు తరలించరాదని, రూ.50వేల కంటే ఎక్కువ డబ్బు తరిలిస్తే వాటికి సరైన ఆధారాలు చూపించాలన్నారు. అదేవిధంగా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 13: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బాలనాగయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లోక్‌అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి పౌరుడికి అనేక రకాలుగా ఉపయోగపడే రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారని, ప్రపంచ మేధావుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడని ఆయనను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణయ్య మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు కార్యక్రమాలు, మహిళా చట్టాలను వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాస్‌గౌడ్, ఇన్‌చార్జి హెచ్ఎం నూర్జహాన్, ఉపాధ్యాయురాలు చెన్నపద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి ప్రాధాన్యం

● మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

రుక్కన్నపల్లిఆ లయంలో పూజలు చేస్తున్న మాజీమ ంత్రిని రంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 13: కేసీఆర్ సర్కారు రాష్ట్రంలో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చిందని, రైతులను ప్రోత్సహించామని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదాయ వనరులు పెరిగి వలసలు ఆగాయని, గ్రామాలు అభివృద్ధి చెందాయని, ఇది తనకు ఆత్మసంతృప్తి కలిగించిదని అన్నారు. శనివారం మండలంలోని రుక్కన్నపల్లిలో నిర్వహించిన ధ్వజస్తంభం, బొడ్రాయి పునఃప్రతిష్ఠ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పూజారులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాల పునఃప్రతిష్ఠతో ప్రజల్లో సంస్కృతి వికాసం, ఐక్యత, భక్తిభావాలు పెంపొందుతాయని అన్నారు. ఐక్యతగా పండుగలు చేసుకుంటున్న గ్రామస్తులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు నిరంజన్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, బాలీశ్వర్‌రెడ్డి, ఎస్టీసెల్ జిల్లా నాయకులు జాత్రునాయక్, శరత్‌కుమార్, నార్యానాయక్, మాసయ్య, రామచంద్రయ్య, దేవన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఉండవెల్లి, ఏప్రిల్ 13: మండలంలోని బొంకూరు గ్రామశివారులో గుర్తుతెలియని వ్యక్తి(45) మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకున్నది. గ్రామస్తుల సమాచారం మేరకు కానిస్టేబుల్ ఉసేన్, ఖాదర్ బాషా గ్రామానికి వెళ్లి పంచనామా చేశారు. మృతుడు ఐదు రోజుల క్రితం చనిపోయి ఉంటాడని ప్రాథమికంగా నిర్ధాంచారు. ఒంటిపై అంగి లేకుండా నీలిరంగు ప్యాంటు మాత్రమే ధరించాడని తెలిపారు. మృత దేహాన్ని అలంపూర్ ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో భద్రపరిచామని ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు.

వాహనాల తనిఖీల్లో రూ.4.62లక్షలు పట్టివేత

ఉండవెల్లి, ఏప్రిల్ 13: నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బుతో వెళ్తున్న ఇద్దరి నుంచి రూ.4.62లక్షలు స్వాధీనం చేసుకుని, సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా కనిగిరికి చెందిన వసుంధర స్వగ్రామం నుంచి కారులో హైదరాబాద్ వెళ్తుండగా, పుల్లూరు టోల్‌గేట్ వద్ద అంతర్ ర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌లో పోలీసులు తనిఖీ చేసి, రూ.2.50 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కర్నూలుకు చెందిన శశికాంత్‌రెడ్డి కారులో టోల్‌గేట్ దగ్గరికి వచ్చి తిరిగి వెళ్తుండగా చెక్‌పోస్ట్ సిబ్బంది తనిఖీ చేసి రూ.2,12,430 గుర్తించారు. నగదుకు సంబంధించి ఇద్దరి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసి, గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాని ఎస్సై తెలిపారు. అలాగే కర్నూలుకు చెందిన షేక్ అస్లామ్ అయిజ నుంచి కర్నూలు వెళ్తుండగా టోల్ ప్లాజా వద్ద తనిఖీలో రూ.63,100 నగదు పట్టుకున్నామని ఏఎ స్సై సుబ్బారెడ్డి తెలిపారు. నగదుకు సంబంధించి ఆధారాలు లేకపోవడంతో జిల్లా గ్రీవె న్స్ కమిటీకి అప్పగించామని పేర్కొన్నారు.

పట్టపగలే ఆలయాల్లో చోరీ

మానవపాడు, ఏప్రిల్ 13: మండలంలోని అమరవాయి శివాలయం, ఆంజనేయ, అమ్మవారి ఆలయాల్లో పట్టపగలే చోరీ జరిగింది. మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో దుండగులు తాళాలు పగులగొట్టి శివాలయంలో నాగాభరణం, అమ్మవారి ఆలయంలో తాళిబొట్టు, ఆంజనేయస్వామి ఆలయంలో కడెం అపహరించారు. ఆలస్యంగా గుర్తించి న గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

గద్వాల రూరల్, ఏప్రిల్ 13: రక్తదానం.. ప్రాణదానమని, ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరిబాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మారెడ్డి కాంప్లెక్స్‌లో ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో ప్రతిఒక్కరూ రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నవీన్‌క్రాంతి, సంస్థ సభ్యులు వినయ్, రాకేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు దవాఖానలో అన్నదానం

గద్వాల రూరల్, ఏప్రిల్ 13: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాకేంద్రానికి చెందిన వెంకటేశ్‌గౌడ్ రెండో వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులు, సన్నిహితులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది వరలక్ష్మి, అనుదీప్‌గౌడ్, అమృత పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కొత్తకోట, ఏప్రిల్13: పట్టణంలోని దండుగడ్డ కాలనీలో వెంకటేశ్(45) శుక్రవారం అర్ధరాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. పాన్‌గల్ మండలం రేమద్దులకు చెందిన వెంకటేశ్ తన అత్తగారి గ్రామమైన కొత్తకోటలో మేస్త్రీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తాగుడుకు బానిస కావడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రాజోళి, ఏప్రిల్ 13: మండలంలోని తుమ్మిళ్ల సరిహద్దులో తుంగభద్ర నది నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న తెలుగు రామలింగం ట్రాక్టర్‌ను పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కులేదు

- ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి అమలు చేసి మహిళల మధ్య ఘర్షణ
- ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ జైలుకెళ్లడం ఖాయం
- మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ

సమావేశంలో మాట్లాడుతున్నడీ కేఅరుణ

కొత్తకోట, ఏప్రిల్ 13: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు పథకాలు అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్క పథకం అమలు చేయకపోవడం అబద్ధాలకు నిదర్శనమని, గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతిక హక్కులేదని మహబూబ్‌నగర్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి డీకే అరుణ విమర్శించారు. శనివారం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో కొత్తకోట, అడ్డాకుల, మదనాపురం మండలాలకు చెందిన బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు పథకాలలో ఫ్రీ బస్సులో మహిళలు సిగలు పట్టుకుంటున్నారని, పథకం అమలు చేసేటప్పుడు బస్సులను పెంచకుండా ఇలా చేయడంతో ప్రయాణికుల మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే ఇచ్చిన గ్యారెంటీలు అమలవుతాయని చెప్పడం దారుణమన్నారు. వ్యాపారుల వద్దకు వెళ్లి డబ్బులను వసూలు చేసి కాంగ్రెస్ నేతలకు పంపుతున్నారన్నారు. రావణాసురుడి లాంటి కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో ఉండనివ్వకూడదన్నారు. ఎంపీ స్థానాలు తక్కువగా వస్తే గద్దెదింపుతామని ఆ పార్టీ నేతలే ప్రగల్భాలు పలుకుతున్నారని, తనపై కుట్ర జరుగుతుందని ఆరోపణలు చేస్తున్నారని.. ఇవేకాకుండా ఓటుకు నోటులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జైలుకెళ్లడం ఖాయమన్నారు. ప్రధాన మంత్రి మోదీ దేశ భద్రత, రక్షణ వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మహిళలకు నెలకు రూ.2500, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, సంవత్సరానికి రూ.లక్ష, ఇవన్నీ నీటి మూటలుగా మిగిలిపోయాయన్నారు. ఇలాంటి పార్టీకి ఓటు వేస్తే మురికిలో వేసినట్లే అన్నారు. 30రోజులు బీజేపీ కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తే మోదీ ఐదేండ్లపాటు ప్రజలను కాపాడగలుగుతారన్నారు.

సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, నాగూరావు నామాజీ, డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, కొండ ప్రశాంత్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, బాలన్న, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, భరత్‌భూషణ్, నవీన్‌కుమార్‌రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేశ్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 13: జిల్లాకేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో మణి కలెక్షన్ దుకాణం ఎదుట గట్టు దినేష్ జ్ఞాపకార్థం జిల్లా ఆర్యవైశ్య సహాయ నిధి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్ ప్రారంభించారు. ముందుగా గట్టు దినేష్ చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. వేసవి తాకిడి అధికంగా ఉండడంతో పట్టణానికి ఎంతోమంది తమ అవసరాల నిమిత్తం వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందని మున్సిపల్ చైర్మన్ అన్నారు. కార్యక్రమంలో సతీశ్, చుక్క రాజు, ప్రవీణ్‌సాగర్, గోవర్ధన్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కొండూరు మంజుల, పురుషోత్తం, వనిత క్లబ్ ప్రెసిడెంట్ మంజుల, నవీన్ పాల్గొన్నారు.

పశుబల ప్రదర్శన పోటీలు

పెబ్బేరు, ఏప్రిల్ 13: శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు ఉభయ రాష్ట్రాల స్థాయి ఒంగోలు జాతి పశు బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీల్లో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి రూ.60వేలు, రెండో బహుమతి రూ.40వేలు, మూడో బ హుమతి రూ.30వేలు, నాలుగో బహుమతి రూ.20వేలు, ఐదో బహుమతిగా రూ.10 వేల నగదును అందజేయనున్నట్లు చెప్పా రు. ఆసక్తిగల వారు 9908446409, 9676438549 నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

గద్వాల అర్బన్, ఏప్రిల్ 13: అనుమతి లేకుండా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అబ్కారీ శాఖ సీఐ గణపతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం గద్వాల మండలం రేకులపల్లిలోని కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో అబ్కారీ శాఖ అధికారులు తనిఖీలు చేశారు. గ్రామానికి చెందిన వాకిటి వెంకటన్న అక్రమంగా నిల్వ ఉంచిన 30మద్యం సీసాలను అబ్కారీ శాఖ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకుని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. పట్టుకున్న మద్యం విలువ రూ.8వేలు ఉంటుందన్నారు. అనంతరం వాకిటి వెంకటన్నపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ

పాఠశాలకుసౌ ండ్ సిస్టమ్‌నువిత రణచేస్తున్న పూర్వ విద్యార్థులు

చిన్నంబావి, ఏప్రిల్ 13: మండలంలోని పెద్దమారూర్ పాఠశాలలో 2000-2001 అకాడమిక్ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు శనివారం ఆ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ (స్పీకర్)ను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కూడా తాము చదివిన పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజ్‌కుమార్, ఎస్.శ్రీనివాసులు, హరికిషన్‌రెడ్డి, అనుకలి శివరాముడు, కుపేందర్, సత్యనారాయణ, హెచ్ఎం భాస్కర్‌రెడ్డి, పాధ్యాయులు రాంబాబు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

● ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 13: దేశంలోని మహిళలకు భద్రత కల్పించని, గౌరవం ఇవ్వని బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి లక్ష్మి మహిళాలోకానికి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఐద్వా జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై దేశంలో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లలో ప్రతి రాష్ట్రంలోనూ మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్థితిగతుల మెరుగుదల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు శూన్యమని అన్నారు. మణిపూర్‌లో బీజేపీ అల్లరిమూకలు మహిళలపై లైంగిక దాడులు, హత్యలకు పాల్పడడం, కొందరు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మహిళలను అర్ధనగ్నంగా ఊరేగించి లైంగిక దాడులకు పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని అన్నారు. కార్యక్రమంలో ఐద్వాజిల్లా అధ్యక్షురాలు ఉమా, సహా య కార్యదర్శి సాయిలీల, నాయకులు కవిత, రాణి, చిట్టెమ్మ, సుగుణమ్మ తదితరులు ఉన్నారు.

ఇంటివద్దనే విద్యాకార్యక్రమం పరిశీలన

వనపర్తి టౌన్, ఏప్రిల్ 13: విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి శనివారం పాఠశాలకు రాలేనటువంటి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అందిస్తున్న ఇంటివద్దనే విద్య కార్యక్రమాన్ని జిల్లా విలీన విద్యా సమన్వకర్త యుగంధర్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని అయిజనగర్‌లో విద్యార్థిని ఇంటిని సందర్శించి ఐఈఆర్‌పీలు బోధిస్తున్న విధానాన్ని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. బడికి రాలేనటువంటి పిల్లల కోసం ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు వీరి సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. అనేక వైకల్యాలు గల పిల్లలకు భవిత కేంద్రాల్లో అన్నిరకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వారానికి ఒకసారి నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు ఉమా, ఉదయ్ తదతరులు పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి

● మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేశ్

వార్డులోనిస మస్యలనుప రిశీలిస్తున్న చైర్మన్ మహేశ్

వనపర్తి, ఏప్రిల్ 13: వార్డుల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను చైర్మన్ పుట్టపాకుల మహేశ్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ కౌన్సిలర్స్‌తో కలిసి సమస్యలను పరిశీలించారు. డ్రైనేజీ సమస్యలు, చెత్త సేకరణ, వార్డుల్లో నాటిన మొక్కలను పరిరక్షించాలని కోరారు. తాగునీటి సమస్యలు రాకుండా ఆయా వార్డుల్లో ఉపయోగంలో ఉన్న బోర్లను మరమ్మతు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

భోజనాన్నిప రిశీలిస్తున్న ఎంఈవోల క్ష్మణ్‌నాయక్

పాన్‌గల్, ఏప్రిల్13: విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండలంలోని కేతేపల్లి ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నిబంధనల మేరకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పాఠశాలలో బ్యాటరీలు చోరీ

వడ్డేపల్లి, ఏప్రిల్ 13: మండలంలోని కొంకల జెడ్పీహెచ్ ఎస్‌లో ఈనెల 13న తలుపులు పగులగొట్టి ఆరు బ్యాటరీలను ఎత్తుకెళ్లారని హెచ్ఎం పుష్పలత తెలిపారు. ఈ ఘటనపై శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. గతంలోనూ ఇలాగే ఫ్యాన్లు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారని గ్రామస్తులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పార్థివదేహంపైపూ లమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు,నా యకులు

పాన్‌గల్, ఏప్రిల్ 13: మండలంలోని జమ్మాపూర్‌కు చెందిన బాలయ్య గౌడ్(65) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రేమ్‌కుమార్ తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి పార్థివదేహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. నాయకులు గోవర్ధన్‌సాగర్, సురేశ్‌శెట్టి, బ్రహ్మయ్య, నరేందర్‌గౌడ్, మాజీ సర్పంచులు నాగేంద్రం, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు గుడారాల పంపిణీ

వడ్డేపల్లి, ఏప్రిల్ 13: మండలంలో ఉపాధి కూలీల కోసం గ్రామానికి రెండు గుడారాలను పంపిణీ చేశామని ఏపీవో కుమార్ తెలిపారు. మండలంలో 1,012 మంది కూలీలు పనులు చేస్తున్నారని, ఆరుగురు ఫీల్డ్ అసిస్టెంట్లు , ముగ్గురు టీఏలు పర్యవేక్షణ చేస్తున్నారని తెల